ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.11.2026 **సమయం: 07.05 గంటలు**

ముఖ్యాంశాలు

1. సనాతన కాలం నుంచి మన దేశంలో నైపుణ్యం పట్ల అమితమైన గౌరవం ఉందనీ, ఈనాడు ఆ నైపుణ్యాలే వికసిత్ భారత్ కి దోహదం చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. సరిహద్దుల వద్ద భద్రత కోసం స్థానిక గూఢచర్య నెట్వర్క్ లను బలోపేతం చేయాలని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చెప్పారు.
3. గోవా చలన చిత్రోత్సవంలో ఈ రోజు 'Films from BRICS' విభాగం ఈరోజు ప్రారంభమవుతుంది.
4. వెల్లింగ్టన్ క్రికెట్ టెస్ట్ లో భారత్ 300 కి పైగా ఆధిక్యంతో తొలి ఇన్నింగ్స్ batting కొనసాగిస్తోంది.

.....

PM-KAUSHAL:

యువతకు సాధికారత కల్పించడానికి దేశ ప్రగతిని ముందుకు నడిపించడానికి నైపుణ్యాభివృద్ధి సాంకేతిక శిక్షణ ఎంతో కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న లక్నోలో జరిగిన '5వ కౌశల్ దీక్షాంత్ సమారోహ్'ను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ, అది ఐఐటీ (IIT) అయినా లేదా ఐటీఐ (ITI) అయినా తన దృష్టిలో రెండూ దేశానికి అమూల్యమైన ఆస్తులని, అవి మన దేశ బలాన్ని సూచిస్తాయని భారతదేశ భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. ఐటీఐలలో చదువుతున్నప్పుడు విద్యార్థులు సంపాదించిన

నైపుణ్యాలు నైపుణ్య పరిజ్ఞానం నేడు వికసిత్ భారత్‌కు ప్రధాన బలంగా మారాయని ప్రధాని అన్నారు. (ప్రధాని బైట్). భారతదేశం ఎల్లప్పుడూ నైపుణ్యాలను హస్తకళలను గౌరవించే దేశమని ప్రధాని తెలిపారు. బనారసీ కంచి పట్టు, నూలు వస్త్రాలు, కలంకారీ కళ, కత్తుల తయారీలో ఉపయోగించే అత్యుత్తమ నాణ్యత గల ఉక్కు, కంచు పనితనం శిల్పకళ వంటి సుసంపన్నమైన హస్తకళా సంప్రదాయం దేశానికి ఉందని ఆయన అన్నారు. ప్రజలు 'దేశమే ప్రథమం' (నేషన్ ఫస్ట్) అనే దృక్పథంతో ముందుకు సాగినప్పుడు, అది వారికి ఖచ్చితంగా కొత్త అవకాశాలను సృష్టిస్తుందని దేశానికి కూడా ఎంతో మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సరైన నైపుణ్యాలు ఉన్నవారి ఉద్యోగాలను కృత్రిమ మేధస్సు (AI) లాక్కోలేదని ప్రధాని స్పష్టం చేశారు. జాతీయ విద్యా విధానం కూడా నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన ప్రస్తావించారు. నేడు భారతదేశం ప్రపంచ నైపుణ్య రాజధానిగా ఎదిగే దిశగా పయనిస్తోందని, నైపుణ్యం శిక్షణ పొందిన నిపుణుల కోసం ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోందని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి బైట్.....

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015లో స్కిల్ ఇండియా మిషన్‌ను ప్రారంభించారని, అప్పటి నుండి ఉత్తరప్రదేశ్‌లో ఇది వేగంగా అమలవుతోందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఈ మిషన్ కింద 17 లక్షల మంది యువత నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందారని ఆయన తెలియజేశారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, జ్ఞానం మనిషికి అవగాహనను ఇస్తుందని, నైపుణ్యాలు పని చేసే సామర్థ్యాన్ని అందిస్తాయని భారతీయ సంప్రదాయాలు మనకు నేర్పించాయని అన్నారు. ఈ రెండింటి కలయిక మనిషిని స్వావలంబన దిశగా నడిపిస్తుందని తెలిపారు.

....NSD

AMIT SHAH-ARUNACHAL PRADESH:

అరుణాచల్ ప్రదేశ్‌లో శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్ర రాష్ట్ర భద్రతా సంస్థల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. స్థానిక నిఘా

వ్యవస్థను బలోపేతం చేయాలని సున్నితమైన ప్రాంతాలపై నిరంతర నిఘా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. చైనాతో అరుణాచల్ ప్రదేశ్‌కు ఉన్న దాదాపు 1,126 కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దు వ్యూహాత్మక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, సరిహద్దు భద్రతా ఏర్పాట్లు సరిహద్దు వెంబడి వ్యూహాత్మక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా షా సమీక్షించారు. ఈశాన్య రాష్ట్రంలో శాంతిభద్రతలు, అంతర్గత భద్రత, సరిహద్దు నిర్వహణ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించేందుకు షా నిన్న ఇటానగర్‌లోని లోక్ భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించారు. సరిహద్దు ప్రాంతాలలో రహదారి అనుసంధానం, సరిహద్దు అవుట్‌పోస్టులు, హెలిప్యాడ్‌లు టెలికమ్యూనికేషన్ సదుపాయాలను విస్తరించాలని కూడా హోంమంత్రి ఉద్ఘాటించారు.

....NSD

OM BIRLA LOK SABHA:

అభివృద్ధిలో మహిళా నాయకత్వం ప్రాముఖ్యతను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చెప్పారు. మహిళల ప్రగతికి సమాన అవకాశాలు రాజకీయ భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన అన్నారు. రాజస్థాన్‌లోని టోంక్ జిల్లా బనస్థలి విద్యాపీఠ్‌లో నేడు జరిగిన బ్రిక్స్ (BRICS) మహిళా నాయకత్వ సదస్సు ప్రారంభ సమావేశానికి లోక్‌సభ స్పీకర్ హాజరయ్యారు. ఈ సదస్సు నవంబర్ 23 వరకు కొనసాగనుంది. బ్రిక్స్ సభ్య దేశాలు ఇతర దేశాలకు చెందిన మహిళా పార్లమెంటేరియన్లు, విధాన రూపకర్తలు, విద్యావేత్తలు నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సదస్సులో మహిళా నాయకత్వం, రాజకీయ భాగస్వామ్యం సామర్థ్య నిర్మాణంతో సహా పలు అంశాలపై ప్రతినిధులు తమ అనుభవాలను ఉత్తమ పద్ధతులను పంచుకుంటున్నారు.

....NSD

NCW- CONSULTATIONS:

జాతీయ మహిళా కమిషన్ (NCW) నిన్న న్యూఢిల్లీలో 'భారతదేశంలో ఒంటరి మహిళల హక్కులు సవాళ్లు' అనే అంశంపై జాతీయ స్థాయి సంప్రదింపుల సదస్సును నిర్వహించింది.

ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్న చట్టపరమైన, సామాజిక ఆర్థిక సవాళ్లు వారి హక్కులు, సామాజిక భద్రత ఆర్థిక అవకాశాలను బలోపేతం చేసే మార్గాలపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ డాక్టర్ సుధా యాదవ్ జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ పాల్గొన్నారు. ఈ సదస్సును ఉద్దేశించి డాక్టర్ యాదవ్ ప్రసంగిస్తూ, ఒక మహిళ గుర్తింపు భవిష్యత్తును ఆమె వైవాహిక స్థితి ద్వారా నిర్వచించలేమని నొక్కి చెప్పారు. ఒంటరి మహిళలకు మద్దతుగా తగిన చట్టపరమైన చట్రం ఉన్నప్పటికీ, దానిని సమర్థవంతంగా ఏకరీతిలో అమలు చేయడం అత్యంత అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. మరోవైపు, సింగల్ మహిళల సాధికారత కేవలం ఆర్థిక సహాయానికి మాత్రమే పరిమితం కాకుండా, ఆర్థిక స్వాతంత్ర్యం, సురక్షితమైన నివాసం, ఆస్తి వారసత్వ హక్కులు, సామాజిక భద్రత చట్టపరమైన మద్దతును కూడా కలిగి ఉండాలని రహత్కర్ ఉద్ఘాటించారు.

....NSD

REV. IFFI - BRICS FILMS:

నితీష్ తివారీ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' పార్ట్ 1 ప్రదర్శనతో గోవాలోని భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో (IFFI) 'బ్రిక్స్ చిత్రాలు' (Films from BRICS) విభాగం ఈరోజు ప్రారంభం కానుంది. భారతదేశ బ్రిక్స్ అధ్యక్షతను పురస్కరించుకుని, భాగస్వామ్య దేశాలతో పాటు మొత్తం 11 బ్రిక్స్ సభ్య దేశాల సినిమాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ఈ విభాగం లో చిత్రాల ప్రదర్శన జరుగుతుంది. 21 చిత్రాలతో కూడిన ఈ ప్రత్యేక ప్రదర్శన స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, గుర్తింపు, వలసవాద చరిత్ర, సామాజిక అసమానత సమకాలీన సమాజాలలో మారుతున్న వాస్తవాలను అన్వేషించే ఆకట్టుకునే కథనాలను అందిస్తుంది. ఇతర ప్రముఖ చిత్రాలలో బ్రెజిల్‌కు చెందిన 'అమాడియో అండ్ ది హైపోథెటికల్ న్యూ వరల్డ్', రష్యా నుండి 'బో బో', ఇండోనేషియా నుండి 'ది సీ స్పీక్స్ హిజ్ నేమ్', చైనా నుండి 'ఎంబర్స్', ఇథియోపియా/ఖతార్ నుండి 'ఫయా దాయి', ఇరాన్ నుండి 'పౌల్ట్రీ ఫామ్' వియత్నాం నుండి '1982' ఉన్నాయి.

....NSD

CRICKET-INDIA-NZ TEST:

వెల్లింగ్‌టన్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ నాలుగో రోజు ఆటలో, కడపటి సమాచారం అందే సమయానికి భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 720 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్‌ను 368 పరుగులకే ఆలౌట్ చేసిన భారత్, మూడో రోజు ఆట ముగిసే సమయానికి 118 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించింది.

....NSD

HOCKEY - WOMENS ASIAN CHAMP TROPHY:

నిన్న సాయంత్రం భోపాల్‌లో జరిగిన మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీలో రెండవ లీగ్ దశ మ్యాచ్‌లో భారత్ 2-1 తేడాతో దక్షిణ కొరియాను ఓడించింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా రెండో విజయం. అంతకుముందు జరిగిన లీగ్ దశ పోరులో జపాన్ 3-0 తేడాతో థాయ్‌లాండ్‌పై ఘన విజయం సాధించగా, చైనా మలేషియా మధ్య జరిగిన మ్యాచ్ 2-2తో డ్రాగా ముగిసింది. భారత్ తన తదుపరి మ్యాచ్‌ను నేడు థాయ్‌లాండ్‌తో ఆడనుంది. ఆ తర్వాత నవంబర్ 24న చైనాతో, నవంబర్ 25న జపాన్‌తో జట్టు తలపడనుంది. లీగ్ దశ నవంబర్ 25 వరకు కొనసాగుతుంది. నవంబర్ 27న స్థానాల నిర్ణయ మ్యాచ్‌లు జరగనుండగా, నవంబర్ 28న కాంస్య పతక స్వర్ణ పతక మ్యాచ్‌లు జరుగుతాయి.

....NSD

KABADDI CHAMPIONSHIP:

ఖాట్మండులో జరుగుతున్న ఫోర్-నేషన్ కప్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2026లో భారత అండర్-20 బాలుర కబడ్డీ జట్టు బంగ్లాదేశ్‌పై 55 పాయింట్ల తేడాతో, 76-21 స్కోరుతో ఘన విజయం సాధించి తమ ప్రస్థానాన్ని ప్రారంభించింది. మరో మ్యాచ్‌లో ఆతిథ్య నేపాల్ 56-50 తేడాతో థాయ్‌లాండ్‌ను ఓడించి ఆరు పాయింట్ల విజయాన్ని నమోదు చేసింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో భారత్ అగ్రస్థానంలో ఉండగా, నేపాల్ రెండో స్థానంలో కొనసాగుతోంది.

....NSD

PM-KAUSHAL: Prime Minister Narendra Modi today said that skill development and technical training are key to empowering the youth and driving the country's progress. Addressing the '5th Kaushal Deekshant Samaroh' in Lucknow, PM Modi said that whether it is an IIT or an ITI, for him both are the nation's invaluable assets and they represent the strength of our country and are the foundation of India's future. PM said that the skills and expertise students have acquired while studying at ITI are now a major source of strength for Viksit Bharat. **(PM's byte)** PM said that India has always been a country that respects skills and craftsmanship. He said that the country has a rich tradition of craftsmanship, including Banarasi and Kanchipuram silk, cotton textiles, Kalamkari art, high-quality steel used in sword-making, bronze work and sculpture. He added that when people move forward with a 'Nation First' mindset, it will certainly create new opportunities for them and bring great benefits to the country as well. PM said that AI cannot take away the jobs of people who possess the right skills. He highlighted that the National Education Policy also lays emphasis on skill development. He added that today, India is moving towards becoming the skill capital of the world and the entire world is looking towards India for skilled and trained professionals. **(PM's byte)** Speaking on the occasion, CM Yogi Adiyanath said that Prime Minister Narendra Modi launched the Skill India Mission in 2015, which has since been implemented at a rapid pace in Uttar Pradesh. He informed that so far, 17 lakh young people have received skill development training under the mission in the state. He added that efforts have also been made to provide employment to thousands of these trained youth. Defence Minister Rajnath Singh said that Indian traditions have taught us that knowledge gives a person understanding, while skills provide the ability to perform. A combination of the two makes a person self-reliant. He added that under the leadership of Prime Minister Narendra Modi, a strong skill development ecosystem has been developed over the last 12 years.

AMIT SHAH-ARUNACHAL PRADESH: Union Home Minister Amit Shah has stressed the need for better coordination between Central and State security agencies to maintain peace and security in Arunachal Pradesh. He called for strengthening the local intelligence network and ensuring continuous monitoring of sensitive areas. Considering the strategic importance of Arunachal Pradesh's nearly 1,126-kilometre-long international border with China, Mr. Shah also reviewed border security arrangements and the development of strategic infrastructure along the frontier. Mr. Shah chaired a high-level review meeting at Lok Bhavan in Itanagar yesterday to discuss key issues relating to law and order, internal security, border management and development in the Northeastern state. The Home Minister also emphasised expanding road connectivity, border outposts, helipads and telecommunication facilities in border areas.

OM BIRLA LOK SABHA: Lok Sabha Speaker Om Birla has emphasized the importance of women's leadership in development. He said that equal opportunities and political participation are crucial for the progress of women. The Lok Sabha Speaker attended

the inaugural session of the BRICS Women's Leadership Summit held today at Banasthali Vidyapith in Tonk district of Rajasthan. The summit will continue until November 23. Women parliamentarians, policymakers, academicians and experts from BRICS member countries and other nations are participating in the event. During the summit, participants are sharing experiences and best practices on various issues, including women's leadership, political participation and capacity building.

NCW- CONSULTATIONS: The National Commission for Women (NCW) today organised a National Consultation on Rights and Challenges of Single Women in India in New Delhi. The consultation focused on the legal, social and economic challenges faced by single women and ways to strengthen their rights, social security and economic opportunities. Karnataka Governor Dr Sudha Yadav and NCW, Chairperson, Vijaya Rahatkar were present on the occasion. Addressing the consultation, Dr Yadav emphasised that a woman's identity and future cannot be defined by her marital status. She observed that while an adequate legal framework exists to support single women, its effective and uniform implementation remains essential. Meanwhile, Mrs Rahatkar underscored that empowerment of single women must extend beyond financial assistance to encompass economic independence, secure housing, property and inheritance rights, social security and legal support. The NCW Chairperson also drew attention to the social prejudices, lack of awareness and administrative barriers that frequently prevent single women from accessing their rightful entitlements.

REV. IFFI - BRICS FILMS: The 'Films from BRICS' section will open today at the International Film Festival of India (IFFI) in Goa with the screening of Nitesh Tiwari-directed Hindi movie 'Ramayana: Rise of a Legend' Part 1. The Films from BRICS section celebrates India's BRICS Chairship by bringing together cinema from all 11 BRICS member countries alongside partner nations. "Featuring 21 films, this curated showcase presents compelling narratives exploring freedom, democracy, identity, colonial history, social inequality and the changing realities of contemporary societies.

India's Ramayan will be the opening film of the Special Films from BRICS segment. Among other prominent films are Brazil's Amadeo and the Hypothetical New World, Bo Bo from Russia, Indonesia's The Sea Speaks His Name Embers from China, Faya Dayi from Ethiopia/Qatar, Poultry Farm from Iran and 1982 from Vietnam.

CRICKET-INDIA-NZ TEST: In Men's Cricket, India were 720 in their first innings on Day Four of the opening Test against hosts New Zealand at the Basin Reserve in Wellington, when report last came in. The visitors ended Day 3 with a significant 118-run first-innings lead after dismissing New Zealand for 368.

HOCKEY - WOMENS ASIAN CHAMP TROPHY: In Hockey, India defeated South Korea 2-1 in their second league stage match of Women's Asian Champions Trophy in

Bhopal yesterday evening. Earlier in the day, Japan registered a convincing 3-nil victory over Thailand in their league stage encounter, while China and Malaysia played out a 2-2 draw.

KABADDI CHAMPIONSHIP: India's Under-20 boys' kabaddi team began their campaign at the Four-Nation Cup Kabaddi Championship 2026 in Kathmandu with a convincing 76-21 victory over Bangladesh, winning by a margin of 55 points. In another match, hosts Nepal defeated Thailand 56-50 to register a six-point victory. India currently tops the points table, while Nepal occupies the second position. The tournament features four teams - India, Nepal, Bangladesh and Thailand. Under the tournament format, each team will play the other teams once in a six-match league stage, with the top two teams qualifying for the final tomorrow.